ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ : 02-10.2025 సమయం : 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ ప్రజలు సంవత్సరానికి కనీసం ఐదు వేల రూపాయల విలువైన ఖాదీ ఉత్పత్తులు కొనుగోలు చేయాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు.

2. సర్ క్రీక్ ప్రాంతంలో దుస్సాహస చర్యలకు పాల్పడితే దీటుగా ప్రతిస్పందిస్తామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్తాన్‌ను హెచ్చరించారు.

3. పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ లో ఈరోజు హింసాత్మక ఘర్షణలు కొనసాగ డంతో ముగ్గురు పోలీసులతో సహా తొమ్మిది మంది మరణించారు.

4. అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియంలో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో భారత బౌలర్ల దాటికి వెస్టిండీస్162 పరుగులకే ఆలౌట్ అయింది.

**AMITH SHAH**

దేశ ప్రజలు సంవత్సరానికి కనీసం ఐదు వేల రూపాయల విలువైన ఖాదీ ఉత్పత్తులు కొనుగోలు చేయాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. ఇలాంటి చర్య లక్షలాది మందికి ఉపాధి కల్పించి, వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఆయన అన్నారు. ఈరోజు ఢిల్లీలో ఖాదీ ఉత్పత్తులపై దేశవ్యాప్త రాయితీ అమ్మకాల కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. గత పదకొండు సంవత్సరాల్లో ఖాదీ , గ్రామీణ పరిశ్రమ ఉత్పత్తుల అమ్మకాలు ఐదు రెట్లు పెరిగాయని , 33 వేల కోట్ల రూపాయల నుంచి ఒక

లక్షా 70 వేల కోట్ల రూపాయలకు పైగా పెరిగాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్ *కీ బాత్* కార్యక్రమం ద్వారా స్వదేశీ భావనను ప్రోత్సహించి , దాన్ని ఆర్థికాభివృద్ధితో అనుసంధానించేలా ప్రజలకు ప్రేరణనిచ్చారని ఆయన పేర్కొన్నారు. ఖాదీ మహోత్సవం *2025* లో భాగంగా ఈరోజు నుండి నవంబర్ 5 వరకు ఖాదీ వస్త్రాలపై 20 శాతం, గ్రామీణ పరిశ్రమ ఉత్పత్తులపై 10 శాతం రాయితీ వినియోగదారులకు లభిస్తుందని తెలిపారు.

**బైట్ ... అమిత్ షా**

NSD

**REV RAJNATH KUTCH**

సర్ క్రీక్ ప్రాంతంలో దుస్సాహస చర్యలకు పాల్పడితే నిర్ణయాత్మకంగా ప్రతిస్పందిస్తామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు పాకిస్తాన్‌ను హెచ్చరించారు. గుజరాత్ భుజ్ జిల్లాలోని సైనిక కేంద్రంలో ఆయుధ పూజ నిర్వహించిన అనంతరం సైనికులను ఉద్దేశించి మాట్లాడారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో , లేహ్ నుంచి సర్ క్రీక్ వరకు మన దేశ రక్షణ వ్యవస్థలోకి పాకిస్తాన్ ప్రవేశించడంలో విఫలమైందని పేర్కొన్నారు. భారత సైన్యం పాకిస్తాన్ వైమానిక రక్షణ వ్యవస్థను పూర్తిగా బహిర్గతం చేసిందని , భారత్ ఎప్పుడైనా పాకిస్తాన్‌కు భారీ నష్టం కలిగించగలదన్న బలమైన సందేశాన్ని ప్రపంచానికి తెలియజేసిందని రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

**బైట్ ... రాజ్ నాథ్ సింగ్**

**NSD**

**REV. PoJK PROTESTS**

పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ లో ఈరోజు హింసాత్మక ఘర్షణలు కొనసాగడంతో ముగ్గురు పోలీసులతో సహా తొమ్మిది మంది మరణించారు. గత మూడు రోజులుగా జరుగుతున్న తీవ్ర నిరసనలలో మృతుల సంఖ్య 21 కి చేరుకుంది. ఈ ప్రాంతంలో సంస్కరణలు , ప్రజా సౌకర్యాల కోసం జాయింట్ అవామి యాక్షన్ కమిటీ (జెఎఎసి) కేంద్ర నాయకుడు షౌకత్ నవాజ్ మీర్

ఇచ్చిన సమ్మె పిలుపుతో ముజఫరాబాద్ , మీర్పూర్, పూంచ్, నీలం, భింబర్, పలాంద్రి ప్రాంతాలు స్తంభించాయి.

**NSD**

**VAISHNAW - ELECTRONICS**

ఎలక్ట్రానిక్స్ భాగాల తయారీ పథకం (ECMS) కింద ప్రభుత్వానికి ఒక లక్షా 15 వేల 351 కోట్ల రూపాయల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈరోజు న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి... దరఖాస్తు నిన్నటితో ముగిసిందని, ఈ పథకం కింద వచ్చిన దరఖాస్తుల సంఖ్య చారిత్రాత్మకమైనదని అన్నారు. గత పదకొండేళ్ళుగా నిర్మించిన విశ్వాసం ఇప్పుడు పెట్టుబడి , ఉపాధి కల్పన , ఉత్పత్తిగా రూపాంతరం చెందుతోందని అశ్విని వైష్ణవ్ అన్నారు.

**బైట్ ... వైష్ణవ్**

**NSD**

**BREAK**

**PM- BIRLA- TRIBUTES**

మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్భంగా ఈరోజు దేశ ప్రజలందరూ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కొత్త ఢిల్లీ రాజ్‌ఘాట్‌లోని బాపూజీ సమాధి వద్ద సర్వ ధర్మ ప్రార్థన సభ నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ , ప్రధానమంత్రి నరేంద్రమోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా , గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఈ ఉదయం రాజ్‌ఘాట్‌లో మహాత్మా గాంధీకి పుష్పగుచ్ఛాలతో ఘనంగా నివాళులర్పించారు.

గాంధీజీ శాంతి, సహనం, సత్యం అనే ఆదర్శాలు మానవాళికి స్ఫూర్తిదాయకమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. అంటరానితనం , నిరక్షరాస్యత, ఇతర సామాజిక దురాచారాలను నిర్మూలించేందుకు గాంధీజీ చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

న్యూఢిల్లీలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో మహాత్మా గాంధీ , మాజీ ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా , వారి చిత్రపటాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ , లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈరోజు పుష్పాంజలి ఘటించారు. వీరితో పాటు , కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, పియూష్ గోయల్, ఎంపీలు, మాజీ సభ్యులు, ఇతర ప్రముఖులు కూడా వారికి పుష్పాంజలి ఘటించారు.

**NSD**

**BHUPENDRA - NAMO VAN**

2025 వన్యప్రాణుల వారోత్సవాల సందర్భంగా , కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ఈరోజు హర్యానాలోని మనేసర్‌లో నమో వన్ కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా, దేశ జీవవైవిధ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందని సామాజిక మాధ్యమ పోస్టులో మంత్రి పేర్కొన్నారు. పౌరులందరికీ దేశంలోని వృక్ష , జంతుజాలాల సంరక్షణపై అవగాహన కల్పించడం ఈ వారోత్సవాల లక్ష్యమని మంత్రి తెలిపారు. కాగా , వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ సమతుల్యతపై అవగాహన పెంచేందుకు ప్రతి యేటా అక్టోబర్ 2 నుంచి 8 వరకు వన్యప్రాణుల వారోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ ఏడాది 'సేవా పర్వ్ ' అనే ఇతివృత్తంతో ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు.

**NSD**

**TEST SERIES - IND VS WI**

అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియం వేదికగా వెస్టిండీస్‌తో ప్రారంభమైన తొలి టెస్టు మ్యాచ్‌లో భారత బౌలర్ల దాటికి 162 పరుగులకే ఆలౌట్ అయింది. ముందుగా వెస్టిండీస్ జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. వెస్టిండీస్ బ్యాటర్లలో జస్టిన్ గ్రీవ్స్ చేసిన 32 పరుగులే అత్యధిక స్కోరు. షాయ్ హోప్ 26 పరుగులు, కెప్టెన్ రోస్టన్ చేజ్ 24 పరుగులు చేసినా భారత బౌలర్ల ధాటికి ఎక్కువసేపు క్రీజ్ లో నిలవలేకపోయారు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్ 4 వికెట్లు, జస్ప్రీత్ బుమ్రా 3 వికెట్లు, కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు తీశారు.

అనంతరం బ్యాటింగ్ కు దిగిన భారత్ మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 2 వికెట్లు కోల్పోయి 121 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్ 53 పరుగులు, శుభ్ మన్ గిల్ 18 పరుగులతో క్రీజ్ లో ఉన్నారు.

**NSD**

**IMD-WEATHER**

దక్షిణ ఛత్తీస్‌గఢ్, ఒడిశా ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని భారత వాతావరణ శాఖ తెలిపింది. రేపు తమిళనాడు , అస్సాం, మేఘాలయాలలో కూడా అతి భారీ వర్షాలు కురుస్తాయని, ఈనెల 5 నుంచి 7 వరకు వాయువ్య భారతదేశంలో అల్పపీడన ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొం ది. మత్స్యకారులు రేపటి వరకు ఉత్తర గుజరాత్ తీరం , ఈశాన్య, వాయువ్య అరేబియా సముద్రాన్ని ఆనుకొని ఉన్న ప్రాంతాలకి వెళ్లవద్దని అధికారులు సూచించారు.

**NSD**

**ESIC- GUIDELINES**

కోర్టు కేసుల పరిష్కారం, విచారణ ఉపసంహారణకు సంబంధించిన కొత్త ఆమ్నెస్టీ పథకం 2025 కోసం మార్గదర్శకాలను కార్మిక రాజ్య బీమా సంస్థ ( ESIC) జారీ చేసింది. వ్యాపారాన్ని సులభతరం చేసేందుకు అంగీకారాన్ని సరళీకృతం చేయడం, వ్యాజ్యాల భారాన్ని తగ్గించడం ఈ పథకం లక్ష్యమని తెలిపింది. సిమ్లాలో జరిగిన ESIC 196వ సమావేశంలో ఈ పథకం ప్రారంభానికి ఆమోదం లభించిందని సంస్థ పేర్కొంది. ఈ పథకం యజమానులు , బీమా తీసుకున్న వ్యక్తులు కోర్టుల వెలుపల వివాదాలను నిర్మాణాత్మకంగా , పారదర్శకంగా పరిష్కరించుకునే అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపింది. కాగా , నిన్న ప్రారంభమైన ఈ పథకం 2026 సెప్టెంబర్ 30 వరకు అమలులో ఉంటుంది.

**NSD**

**GAURAV EP-I 02.10.2025**

**EVE AMIT SHAH -KHADI**

Home Minister Amit Shah has appealed the people of the country to

purchase Khadi products worth at least five thousand rupees annually. He said, such initiative will provide employment to millions of people and bring light into their lives. Talking to reporters after launching a nationwide discount sale on Khadi products in New Delhi today, Mr Shah said, the sales of Khadi and village industry products have increased five fold in the last eleven years, from 33 thousand crore rupees to over one lakh 70 thousand crore rupees. He said that Prime Minister Narendra Modi, through his Mann Ki Baat program, has promoted the idea of Swadeshi, inspiring the people of the country to connect it with economic development.

(**Byte - Amit Shah)**

A discount of 20 percent on Khadi garments and 10 percent on Khadi village industry products will be given to customers from today till 5th November during Khadi Mahotsav 2025.

**<><>DIPENDRA/1744 HRS**

**RAJNATH SINGH**

Defence Minister Rajnath Singh issued a stern warning to Pakistan saying that any misadventure in the Sir Creek area would be met with a decisive response. Addressing soldiers after performing the Shastra Pujan ceremony at the military station in Bhuj today, he said that during Operation Sindoor, Pakistan failed in penetrating India's defence system from Leh to Sir Creek. In response, the Indian Army completely exposed the Pakistani air defence system and sent a strong message to the world that it can inflict heavy damage on Pakistan whenever and wherever it wants.

**(PoJK)**

Violent clashes continued in Pakistan-occupied Jammu and Kashmir (PoJK) today, with nine more people killed, including three policemen, according to local media reports citing officials. This brings the death toll to at least 21 over the past three days of intense protests. The regions of Muzaffarabad, Mirpur, Poonch, Neelum, Bhimber and Palandri have been brought to a standstill after the strike call given by the Joint Awami Action Committee (JAAC) central leader Shaukat Nawaz Mir for reforms and public facilities in the region.

**SINGHAL DP-1 01/10/2025**

**VAISHNAW - ELECTRONICS**

Union Minister for Electronics and IT Ashwini Vaishnaw today said that under Electronics Component Manufacturing Scheme (ECMS), the government has received investment applications applications worth one lakh 15 thousand and 351 crore rupees. Briefing media in New Delhi, Mr Vaishnaw informed that the date of application under the scheme was closed yesterday and the number of applications received under it is historic. He said, the trust built over the last 11 years is now translating into investment, employment generation, and production. The Union Minister said that against a target of 59 thousand 350 crore rupees investment, applications worth over one lakh 15 thousand were received. Besides, against a production target of 4 lakh 56 thousand and 500 crore rupees, production estimates of over 10 lakh crore rupees have been received.

<><> Anand 1250

The nation is also remembering former Prime Minister Lal Bahadur Shastri on his birth anniversary today. Paying tributes to Shastri ji on his 121st birth anniversary, Mr. Modi said that Lal Bahadur Shastri was an extraordinary statesman whose integrity, humility, and determination strengthened the nation even in challenging times.

**<><><>**

On the occasion of Mahatma Gandhi’s birth anniversary, Union Home Minister Amit Shah today launched a nationwide discount sale on Khadi and Village Industry products under the GST Bachat Utsav, at Khadi Gramodyog Bhavan in New Delhi. A discount of 20 percent on Khadi garments and 10 percent on Khadi village industry products will be given to customers from today till 5th November during Khadi Mahotsav 2025.

**<><><>**

The festival of Vijayadashmi or Dussehra is being also celebrated across the country today. The day also marks the culmination of Navratri and Durga Puja. The festival is celebrated to remember Lord Ram's victory over Ravana, marking the triumph of good over evil. President Droupadi Murmu will attend the Dussehra celebrations at Madhav Das Park, Red Fort in Delhi. Prime Minister Narendra Modi will take part in the Dussehra celebrations organised by the IP Extension Ramlila Committee in the national capital.

**SINGHAL DP-1 01/10/2025**
**BHUPENDRA - NAMO VAN**

Union Environment Minister Bhupender Yadav today laid the foundation stone of **Namo Van** at Manesar in Haryana to mark Wildlife Week 2025. In a social media post, Mr Yadav emphasized the importance of conserving India's biodiversity. He also highlighted that Wildlife Week aims to spread awareness about the protection and preservation of the country's flora and fauna, reaching every citizen across the nation.

Wildlife Week is observed every year from 2nd to 8th October to raise mass awareness about the importance of wildlife conservation and ecological balance. This year's celebrations are being organized under the theme of Sewa Parv, aligning with the broader spirit of service and responsibility towards nature.

<><>DIPENDRA/1347

**SINGHAL DP-I 02.10.2025**

**ESIC- GUIDELINES**

The Employees' State Insurance Corporation (ESIC) has issued detailed guidelines for the new Amnesty Scheme 2025 for settlement of court cases and withdrawal of prosecution cases. The measure is aimed at simplifying compliance and reducing the burden of litigation to facilitate ease of doing business.

According to an official statement, the Amnesty Scheme 2025 is a one-time dispute resolution initiative aimed at reducing the backlog of court cases, promoting compliance under the ESI Act, and enhancing ease of doing business. The launch of the scheme was approved at the 196th meeting of ESIC held in Shimla.

The scheme provides an opportunity to employers and insured persons to settle disputes outside courts in a structured and transparent manner. It will remain in operation from October 1 to September 30, 2026.

Under the scheme, units that have been closed for more than five years, where litigation has been pending for an equal duration and no assessment has been made, will see their cases withdrawn by the ESIC. For units closed within the last five years, employers will be required to submit relevant records and pay the accepted dues along with interest. No damages will be levied in such cases.

In cases where no such records are available, the employer will be required to pay at least 30 per cent of the assessed contribution. Additionally, interest on the dues will be payable at the revised contribution rate. No damages will be levied, but employers must give an undertaking

for future compliance.

**NEELAM/IANS/PIB/1358 HRS**
**GAURAV EP-II 02.10.2025**

**TEST SERIES- IND VS WI**

India ended their innings at 121/2 on Day 1 of the first Test against West Indies at the Narendra Modi Stadium in Ahmedabad. At Stumps, KL Rahul (53*) and Shubman Gill (18*) remained unbeaten at the crease as two-down India trail by 41 runs. After bowling out the visitors for a paltry total in just 44.1 overs, opener Yashasvi Jaiswal (36) and Rahul (53 not out) stitched together a 68-run stand for the opening wicket before the former was dismissed. India then lost Sai Sudharsan (7) cheaply before Rahul and skipper Shubman Gill (18 not out) batted out the remaining overs. Earlier, pacers Mohammed Siraj and Jasprit Bumrah shared seven wickets between them.

**<<>>KAUMUDEE/NET/1805**

**SINGHAL DP-1 01/10/2025**
**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forcast heavy to very heavy rainfall at isoloted places over south Chhattisgarh, Odisha and north Coastal Andhra Pradesh today. It has also predicted very heavy rainfall over Tamil Nadu, Assam and Meghalaya tomorrow. A fresh intense western disturbance is likely to cause heavy to very heavy rainfall spell over Northwest India during 5th to 7th October. The fishermen have been advised not to venture into Northeast Arabian Sea, adjoining areas of northwest Arabian Sea and along and off North Gujarat coast till tomorrow.

<><>DIPENDRA/1355